సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 125 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 25-07-2026


## యువత భవిష్యత్తే మోదీకి పరమావధి



- విద్యా రంగంలో మోదీ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిందన్న మాధవ్
- గతంలో పోలిస్తే పేపర్ లీకేజీలు బాగా తగ్గాయని వెల్లడి
- నీట్ సాకుతో సుప్రీంకోర్టుపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపాటు
- ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం యువత భవిష్యత్తును పరమావధిగా చేసుకుని పనిచేస్తోందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు.

ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం యువత భవిష్యత్తును పరమావధిగా చేసుకుని పనిచేస్తోందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో

## మెగా డీఎస్సీలో అక్రమాలపై పార్లమెంటులో చర్చించాలి




- ఉభయ సభల్లో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం
- రాజ్యసభలో ప్రవేశపెట్టిన వైవీ సుబ్బారెడ్డి
- లోక్‌సభలో వాయిదా తీర్మానం కోరిన మద్దిల గురుమూర్తి

మెగా డీఎస్సీలో చోటుచేసుకున్న అంతులేని అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ.. ఇప్పుడు పార్లమెంట్ వేదికగా చంద్రబాబు ప్రభుత్వాన్ని ఎండగట్టడానికి సన్నద్ధమైంది. చంద్రబాబు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న దాదాపు 16వేల టీచర్ల నియామకానికి సంబంధించిన మెగా డీఎస్సీ--2025లో భారీ స్థాయి అక్రమాలపై పార్లమెంట్ ఉభయసభలలో చర్చ జరగాలని మిగతా 2లో

- ★ రంపచోడవరంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- ★ 'డ్రగ్స్ వద్దు బ్రో' హ్యాండ్‌బుక్, 'బడి కోసం' డోనర్ వెబ్ పోర్టల్ ఆవిష్కరణ
- ★ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడి
- ★ గత ప్రభుత్వ అప్పులను తీరుస్తూనే సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తున్నామని స్పష్టీకరణ
- ★ రంపచోడవరంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్... హాజరైన చంద్రబాబు, లోకేశ్
- ★ మధ్యాహ్న భోజనం నాణ్యతను విద్యార్థులను అడిగి స్వయంగా తెలుసుకున్న వైనం
- ★ ఉదయం రాగి మాల్ట్, మధ్యాహ్నం చిక్కీ ఇస్తున్నామన్న మంత్రి లోకేశ్
- ★ విద్యార్థుల కోరిక మేరకు వారితో కలిసి ఫొటోలు దిగిన ముఖ్యమంత్రి
- ★ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు
- ★ పోలవరం జిల్లా రంపచోడవరంలో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) కార్యక్రమం అనంతరం వారు స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనశాలలో కూర్చుని వారితో ముచ్చటించారు.

### మీకు మార్కులు తగ్గితే లోకేశ్‌కు

# మార్కులు తగ్గినట్టే

**పోషకాహార లోపం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**విద్యార్థులతో చంద్రబాబు, లోకేశ్ మధ్యాహ్న భోజనం..**

**ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ పాలన**



ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) కార్యక్రమం అనంతరం వారు స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనశాలలో కూర్చుని వారితో ముచ్చటించారు. మిగతా 2లో

## భవిష్యత్తులో ఏ దేశ ఆస్తులకూ భద్రత ఉండదు.


- ఇతర దేశాల ఆస్తులను స్వాధీనం చేసుకుని భవిష్యత్తు నష్టపరిహారాలకు వినియోగించడం "పేలుడు స్వభావం కలిగిన ప్రమాదకరమైన సంప్రదాయానికి నాంది" అని వ్యాఖ్యానించారు
- "ఒక దేశానికి చెందిన ఆస్తులను మరో దేశం సంబంధం లేని అంశాలకు ఉపయోగించడం సాధారణమైతే.. భవిష్యత్తులో ఏ దేశ ఆస్తులకూ భద్రత ఉండదు.



అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. యుద్ధ పరిణామాల నేపథ్యంలో ఇరాన్‌కు చెందిన స్తంభింపజేసిన నిధులను(ఫ్రీజ్ ఫండ్స్) మిగతా 2లో

## ఇది చాల్లేదు.. ఇరాన్‌కు ఇంకా నొప్పి తెలియట్లేదు


- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రరూపం దాలుస్తున్నాయి.
- ఇరాన్ మౌలిక వసతులపై అమెరికా బలగాలు దాడులు కొనసాగిస్తుండగా.. ప్రతిగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ కౌంటర్ అటాక్‌లు జరుపుతోంది.



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకీ తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఇరాన్ మౌలిక వసతులపై అమెరికా బలగాలు దాడులు కొనసాగిస్తుండగా.. ప్రతిగా గల్ఫ్ దేశాల్లోని మిగతా 2లో

## వీడిన సౌదీ యువరాజు డెత్ మిస్టరీ

- సౌదీ రాజకుటుంబంలో నెలకొన్న డెత్ మిస్టరీ దాదాపుగా వీడింది.
- లండన్‌లోని ఓ విలాసవంతమైన హోటల్‌లో గతేడాది చివర్లో సౌదీ ప్రిన్స్ అబ్దుల్లా బిన్ ఫహాద్ అల్ సౌద్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.



సౌదీ రాజకుటుంబంలో నెలకొన్న డెత్ మిస్టరీ దాదాపుగా వీడింది. లండన్‌లోని ఓ విలాసవంతమైన హోటల్‌లో గతేడాది చివర్లో సౌదీ ప్రిన్స్ అబ్దుల్లా బిన్ ఫహాద్ అల్ సౌద్ మిగతా 2లో

### పలమనేరు క్యాంపు నుంచి పార్వతీపురానికి

# కుంకీ ఏనుగుల తరలింపు

**ఒడిశా వైపు నుంచి ఏనుగులు**

- మార్గమధ్యంలో మంగళగిరి వద్ద స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు
- కుంకీలకు స్వయంగా ఆహారం అందించిన ఉప ముఖ్యమంత్రివర్యులు
- జెండా ఊపి గుచ్చిమి క్యాంపుకు సాగనంపిన శ్రీ పవన్ కళ్యాణ్



పార్వతీపురం మన్యం జిల్లాలో మానవ-ఏనుగు సంఘర్షణల నివారణ చర్యలను బలోపేతం చేసే దిశగా పలమనేరు ముసలమడుగు ఏనుగుల శిబిరం నుంచి గుచ్చిమి ఏనుగుల శిబిరానికి తరలిస్తున్న శిక్షణ పొందిన మిగతా 2లో

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై

## వెనక్కి తగ్గేది లేదు



అస్సలు సోనమ్ వాంగ్ చుక్ ఎవరు? : అభిజిత్ దీప్కే

నీట్ వివాదంపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ డిమాండ్

జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం నేపథ్యంలో మిగతా 2లో

### గిరిజన పాఠశాలలకు పక్కా భవనాలు..

# ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం

**విలువలతో కూడిన విద్య అందించడమే లక్ష్యం**

- వచ్చే ఏడాది నాటికి గిరిజన ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు
- ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోకి 1.10 లక్షల మంది విద్యార్థులు చేరారన్న మంత్రి
- తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం
- మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టుల భర్తీ పూర్తి చేశామని వెల్లడి



వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో సొంత భవనాలు లేని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మిస్తామని, శిథిలావస్థలో ఉన్నవాటిని ఆధునికీకరిస్తామని రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో పెరిగిన విశ్వాసంతో మిగతా 2లో

## మెగా పీటీఎంతో విద్యార్థుల ప్రగతి మరింత పురోగతి




- చదువు పూర్తి కాగానే ఉద్యోగాలు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమల ఏర్పాటు
- పారిశ్రామీకరణతో స్థానికంగానే ఉద్యోగాలు

యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఉన్నత విద్య పూర్తికాగానే స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు నెలకొల్పుతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మిగతా 2లో

- 'స్థానిక' ఎన్నికలు ప్రతిష్టాత్మకం
- ప్రజా సమస్యలపై గళం విప్పాలి
- క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి
- ఆగస్టు 15 నుంచి గ్రామాల్లో పార్టీ సమావేశాలు
- నాలుగు నెలల పాటు కో-ఆర్డినేటర్లు, గ్రామ, వార్డు పర్యటనలు చేయండి
- సర్ ఆర్థర్ కాటన్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నివాళులర్పించారు.
- మేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.
- మహాకవి గుర్రం జాషువా వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. జాషువాకు నివాళులు అర్పించారు.
- కృష్ణాగోదావరి నదీ జలాలను సద్వినియోగం చేసి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బలమైన పునాది వేసిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ గారు. ఆయన దూరదృష్టితో రూపుదిద్దుకున్న సాగునీటి వ్యవస్థలు ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేసి, వ్యవసాయ రంగ ప్రగతికి నూతన దిశానిర్దేశం చేశాయి

### ప్రతి స్థానంలో వైఎస్సార్‌సీపీ

# పోటీ చేసి గెలవాల్సిందే

**సర్ ఆర్థర్ కాటన్‌కు వైఎస్ జగన్ నివాళులు**

**గుర్రం జాషువాకు వైఎస్ జగన్ నివాళులు**



సర్ ఆర్థర్ కాటన్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నివాళులర్పించారు. ఈమేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.కృష్ణాగోదావరి నదీ జలాలను సద్వినియోగం చేసి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బలమైన పునాది వేసిన మహనీయుడు మిగతా 2లో

## పవన్ కోసం కలసికట్టుగా పనిచేద్దాం



- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని జనసైనికులకు నాదెండ్ల పిలుపు
- గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టాలని హితవు
- అన్ని పదవులు ఒకేసారి ఆశించవద్దన్న మనోహర్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా జనసేన శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. పార్టీలో అంతర్గత విభేదాలకు, గ్రూపు రాజకీయాలకు ఏమాత్రం తావులేకుండా అందరూ కలసికట్టుగా పనిచేయాలని స్పష్టం చేశారు. మిగతా 2లో

## భవిష్యత్తులో ఏ దేశ ఆస్తులకూ భద్రత ఉండదు.

వినియోగిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సంచలన ప్రకటన ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చకు దారితీసింది. అయితే ఈ ప్రకటనపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. అమెరికా ఆధీనంలో ఉన్న ఇరాన్‌కు చెందిన స్తంభింపజేసిన నిధులను.. అమెరికా నౌకలు, సరుకు రవాణా నౌకలు, ఇతర సంబంధిత ఆస్తులకు జరిగిన నష్టాల భర్తీకి ఉపయోగిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. ఇరాన్ చర్యల వల్ల జరిగిన నష్టాలకు పరిహారం చెల్లించేందుకు ఈ నిధులను వినియోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే అమెరికా--ఇరాన్ మధ్య సైనిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ట్రంప్ ప్రకటన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. వాషింగ్టన్ మళ్లీ దాడులు ప్రారంభించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు మరింత వేడి పెంచాయి."ఇకపై నౌకలు, సరుకు లేదా వాటికి సంబంధించిన ఏదైనా ఆస్తికి జరిగే నష్టాలను అమెరికా ఆధీనంలో ఉన్న ఇరాన్ డబ్బుతో చెల్లిస్తాం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నష్టాలు భారీగా ఉండొచ్చని, అయినప్పటికీ ఇది న్యాయమైన చర్య అని ఆయన సమర్థించారు. ఇరాన్ మద్దతు ఉన్న యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో రెండు సౌదీ చమురు నౌకలపై దాడులకు పాల్పడినట్లు ప్రకటించిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.ట్రంప్ ప్రకటనపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తీవ్రంగా స్పందించారు. ఇతర దేశాల ఆస్తులను స్వాధీనం చేసుకుని భవిష్యత్తు నష్టపరిహారాలకు వినియోగించడం "పేలుడు స్వభావం కలిగిన ప్రమాదకరమైన సంప్రదాయానికి నాంది" అని వ్యాఖ్యానించారు.

## ఇది చాల్లేదు.. ఇరాన్‌కు ఇంకా నొప్పి తెలియట్లేదు

అమెరికా స్థావరాలపై ఇరాన్ కౌంటర్ అటాక్‌లు జరుపుతోంది. మరోవైపు ఇరాన్ మద్దతు ఉన్న హౌతీలు కూడా రంగంలోకి దిగడంతో ఈ ఘర్షణ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై మరింత కఠిన చర్యలకు దిగాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఇరాన్‌పై భారీ స్థాయి సైనిక చర్యను పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఇప్పటికే జరుగుతున్న దాడులు సరిపోలేదని భావిస్తున్న ఆయన.. "ఇరాన్‌కు ఇంకా తగినంత నొప్పి తెలియలేదు" అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్సియోస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌పై గతంలో కంటే పెద్ద స్థాయిలో దాడి చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. "నేను భారీ దాడి గురించి ఆలోచిస్తున్నాను. ఇప్పటివరకు జరిగిన వాటికంటే పెద్దదిగా ఉంటుంది. నిర్ణయం తీసుకునే దశకు చేరుకున్నాను" అని పేర్కొన్నారు. దీంతో ఒక్కసారిగా అలజడి రేగింది. అయితే కొత్త దాడికి సంబంధించి అధ్యక్షుడు తుది నిర్ణయం తీసుకోలేదని అమెరికా అధికారులు వెల్లడించారు. ఎలాంటి కొత్త సైనిక ఆదేశాలు కూడా జారీ కాలేదని తెలిపారు.

## వీడిన సౌదీ యువరాజు డెత్ మిస్టరీ

అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆయన గుండె ఆగిపోవడంతోనే మరణించారని ప్రాథమిక విచారణలో తేలింది. అయితే.. మృతికి గల కారణాలపై ఇప్పుడు ఓ స్పష్టత వచ్చింది. మద్యం పార్టీలో డ్రగ్స్ కలిపిన డ్రింక్స్ సేవించడం.. అది ఓవర్‌డోస్ కావడం వల్లే అతను చనిపోయినట్లు బ్రిటన్ కోర్టు విచారణలో వెల్లడి కావడం కలకలం రేపుతోంది. 29 ఏళ్ల సౌదీ యువరాజు అబ్దుల్లా బిన్ ఫహాద్ బిన్ అబ్దుల్లా బిన్ అబ్దులజీజ్ బిన్ జలావి అల్ సౌద్.. లండన్‌లోని కెన్సింగ్టన్ ప్రాంతంలోని మారియట్ హోటల్‌లో నవంబర్ 25న మృతి చెందారు. రాజకుటుంబం కావడంతో.. ఈ విషయాన్ని అత్యంత గోప్యంగా ఉంచి దర్యాప్తు జరిపారు. దీంతో విషయం చాలా ఆలస్యంగా బయటకు వచ్చింది. వారానికి పైగా ఉండేందుకు నవంబర్ 19న ఆయన హోటల్‌లో దిగినట్లు విచారణలో తేలింది. మరణానికి ముందు రోజు రాత్రి యువరాజు సిగరెట్ తాగేందుకు హోటల్ బయటకు వెళ్లిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నమోదయ్యాయి. ఆ తర్వాత ఆయన గదికే వెళ్లిపోయారు. మరుసటి రోజు హోటల్ సిబ్బంది గదిని శుభ్రం చేసేందుకు వెళ్లగా.. బాత్‌రూమ్‌లో ఆయన అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే అత్యవసర సిబ్బందికి సమాచారం అందించినా.. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మరణంపై నిర్వహించిన టాక్సికాలజీ పరీక్షల్లో సంచలన విషయాలు బయటపడ్డాయి. యువరాజు రక్తంలో మద్యం స్థాయి అత్యంత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు.

## యువత భవిష్యత్తే మోదీకి పరమావధి

పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యా రంగంలో మోదీ ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిందని, దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఐఐఎంలు, గిరిజన విశ్వవిద్యాలయాలను నెలకొల్పడంతో పాటు మెడికల్ సీట్లను భారీగా పెంచిందని వివరించారు. గత ప్రభుత్వాల హయాంతో పోలిస్తే తమ పాలనలోనే విద్యా పేపర్ లీకేజీలు గణనీయంగా తగ్గాయని, నీట్ వ్యవహారంలో సమస్య వెలుగుచూడగానే కేంద్రం తక్షణమే కఠిన చర్యలు తీసుకుందని తెలిపారు. నీట్ వివాదాన్ని సాకుగా చూపి కొందరు విపక్ష నేతలు ఢిల్లీ వేదికగా మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నీట్ సాకుతో ప్రధానితో పాటు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, నటుడు ప్రకాశ్ రాజ్ సహా కొందరు విద్రోహకర, దేశ వ్యతిరేక వ్యాఖ్యలకు పాల్పడటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని విద్యా సంఘాలు విద్యార్థుల ప్రయోజనాలను పక్కనబెట్టి వారి భవిష్యత్తును నాశనం చేసేలా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి దమ్ముంటే తమ సొంత పాలనలో జరిగిన పేపర్ లీకేజీలపై పార్లమెంట్‌లో మాట్లాడాలని, సభలో చర్చల్లో పాల్గొనే ధైర్యం లేకనే ఆయన దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని సవాల్ విసిరారు. విశాఖ సమీపంలోని భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారని, ఈ చారిత్రాత్మక ఘట్టంలో 13 వేల మంది కళాకారులతో కూడిన సంప్రదాయ థింసా నృత్యం, బొబ్బిలి వీణా నాదంతో ఆయనకు అద్భుత స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమం సందర్భంగా ఏకంగా 3 లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చాక ఉత్తరాంధ్రలో వెనుకబడిన ప్రాంతమంటూ ఏదీ ఉండకూడదనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని, ఆ ప్రాంత సమగ్ర ప్రాజెక్టుగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరును చిరస్థాయిగా నిలిపేందుకే ఈ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టారని మాధవ్ వివరించారు.

## మెగా డీఎస్సీలో అక్రమాలపై పార్లమెంటులో చర్చించాలి

వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉభయ సభల్లో వేర్వేరుగా వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టింది. రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి, లోక్‌సభలో ఎంపీ ఎం.గురుమూర్తి వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టారు. 'మెగా డీఎస్సీ--2025లో జరిగిన అక్రమాలు దాదాపు 3.5 లక్షల మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును గందరగోళంలోకి నెట్టాయి. ప్రస్తుతం 22.79 లక్షల మంది 'నీట్' అభ్యర్థుల సమస్యపై పార్లమెంటులో చర్చించినప్పుడు, ఆంధ్రప్రదేశ్‌లో 3.5 లక్షల మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును అంధకారం చేస్తున్న మెగా డీఎస్సీ అక్రమాలపైనా చర్చ జరగాలి. అంతేకాదు ఇది నిరుద్యోగ యువత భవిష్యత్తు. ప్రభుత్వ సంస్థల విశ్వసనీయత, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలకు సంబంధించిన అంశం. అత్యంత పకడ్బందీగా నిర్వహించాల్సిన పోటీపరీక్షపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం, పరీక్ష నిర్వహణను ఔట్ సోర్సింగ్ సిబ్బందికి అప్పగించడం, తుది ఫలితాలకు సంబంధించి మెరిట్, రోస్టర్ జాబితాలను బహిర్గతం చేయకపోవడం, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత కూడా జాబితాల నుంచి అభ్యర్థుల పేర్లను తారుమారు చేయడం, స్పోర్ట్స్ కోటా నిబంధనల్లో మార్పులు చేయడం, రిజర్వేషన్లు పాటించకపోవడం, ప్రశ్నపత్రాల లీకేజీ, డబ్బులకు ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తడం, పరీక్షా పనులతో సంబంధం ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి ఏకంగా మొదటి ర్యాంకు రావడం, దీనిపై విమర్శలు రావడంతో తర్వాత అతని పేరును తుది జాబితా నుంచి తొలగించడం వంటి పలు అవకతవకలు టీచర్ అభ్యర్థుల విశ్వాసాన్ని దెబ్బ తీశాయి. దీనిపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలి. డిజిటల్ ఆధారాలను భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలి, అర్హులైన టీచర్ అభ్యర్థులకు న్యాయం చేయాలి'అని వాయిదా తీర్మానాల్లో ఎంపీలు పేర్కొన్నారు.

## మెగా పీటీఎంతో విద్యార్థుల ప్రగతి మరింత పురోగతి

శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని, విద్యార్థుల డ్రాపౌట్ల నివారణే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని అన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పీటీఎం)తో విద్యార్థుల పురోగతి మరింత మెరుగుపడుతుందన్నారు. నర్సాపూర్ నియోజక వర్గం స్టేషన్ పేటలో ఉన్న మహాత్మాజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొమ్మడి నారాయణ నాయకర్ తో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్ గురుకుల విద్యను ప్రారంభిస్తే, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అత్యధిక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటయ్యాయన్నారు. .

## పవన్ కోసం కలసికట్టుగా పనిచేద్దాం

"మనమంతా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వం కోసమే పనిచేస్తున్నాం.. వ్యక్తిగత వర్గాలు వద్దే వద్దు" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.గత కార్పొరేషన్ ఎన్నికల్లో అనేక ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ జనసేన ధైర్యంగా నిలబడిందని, విజయవాడలోని 39 డివిజన్లలో పోటీ చేసి సుమారు 50 వేల ఓట్లు సాధించడమే పార్టీకి ఉన్న క్షేత్రస్థాయి బలానికి నిదర్శనమని అన్నారు. ఆ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల శ్రమను పార్టీ ఎప్పటికీ మరువదని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునేవారు కేవలం సింబల్ పైనే ఆధారపడకుండా, వ్యక్తిగత విశ్వసనీయతను, ప్రజలతో అనుబంధాన్ని పెంచుకోవాలని సూచించారు. కేవలం కార్లలో తిరుగుతూ పెద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టినంత మాత్రాన ఓట్లు రావని, సమస్యల పరిష్కారంలో భాగమైనప్పుడే ప్రజలు మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు.ప్రస్తుతం జనసేన ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నందున అన్ని పదవులను ఒకేసారి ఆశించడం సరికాదని, దశాబ్దాలుగా ఉన్న ఇతర కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ క్రమంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో సోషల్ మీడియా వేదికగా జనసేన పార్టీపై, పవన్ కల్యాణ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను, దుష్ప్రచారాన్ని కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలని, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ం

## మీకు మార్కులు తగ్గితే లోకేశ్‌కు మార్కులు తగ్గినట్టే

ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత గురించి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆరా తీశారు. "భోజనం ఎలా ఉంది? రుచిగా ఉందా?" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, విద్యార్థుల్లో విటమిన్ లోపాలను నివారించేందుకు పోషకాల కూడిన ఆహారాన్ని అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి సూచనలపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, ప్రభుత్వం ఇప్పటికే ఆ దిశగా చర్యలు తీసుకుంటోందని వివరించారు. విద్యార్థులందరికీ కంటి పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. అల్పాహారంగా ఏమైనా అందిస్తున్నారా అని సీఎం అడగగా, ఉదయం పూట రాగి మాల్ట్, మధ్యాహ్న భోజనంతో పాటు చిక్కీ కూడా అందిస్తున్నామని లోకేశ్ బదులిచ్చారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచన చేశారు. విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో స్నాక్‌గా చిక్కీలు అందించే ఏర్పాటు చేస్తే మరింత బాగుంటుందని సూచించారు.భోజనం అనంతరం పలువురు విద్యార్థులు ముఖ్యమంత్రితో ఫొటోలు దిగాలని ఉందని కోరారు. వారి అభ్యర్థనకు వెంటనే స్పందించిన చంద్రబాబు, విద్యార్థులతో ప్రత్యేకంగా ఫొటోలు దిగి వారిని ఆనందపరిచారు. సీఎం, మంత్రి నేరుగా తమతో కలిసి భోజనం చేయడం, ఆప్యాయంగా పలకరించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మార్కులు తగ్గితే, అది విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు మార్కులు తగ్గినట్లేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించారని, విద్యారంగంపై ఆయనకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. విద్యారంగంలో మార్పు తీసుకురావాలన్న తపనతో ఆయన పనిచేస్తున్నారని, ఇప్పటికే ప్రభుత్వ స్కూళ్లలో కనిపిస్తున్న మార్పులు చూస్తుంటే ఆనందంగా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన 'మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్' (ఆవీ) సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "కొత్త జిల్లా ఏర్పాటయ్యాక తొలిసారి ఇక్కడికి వచ్చాను. ఇవాళ నేను కూడా టీచర్‌ను అయ్యాను, నేర్చుకోవడానికి విద్యార్థిని అయ్యాను, తల్లిదండ్రులకు చెప్పడానికి మెంటర్‌గా మారాను" అని అన్నారు. పిల్లల భవిష్యత్తు బాధ్యతను తల్లిదండ్రులిద్దరూ తీసుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పులు ప్రారంభమయ్యాయని, దీని ఫలితంగానే ప్రైవేట్ పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని, ఇదే ప్రభుత్వ స్కూళ్ల సత్తా అని గర్వంగా ప్రకటించారు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు మట్టిలో మాణిక్యాలని, వారికి అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

### 'బడి కోసం' పోర్టల్ ఆవిష్కరణ.. వెల్లువెత్తిన విరాళాలు

ఈ కార్యక్రమంలో భాగంగా, పాఠశాల విద్యాశాఖ రూపొందించిన 'డ్రగ్స్ వద్దు బ్రో' హ్యాండ్‌బుక్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన 'బడి కోసం' డోనర్ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. పోర్టల్ ప్రారంభించిన వెంటనే రంపచోడవరం హైస్కూల్‌కు మీ-సేవ ఆపరేటర్ చిట్టిబోయిన ఉదయ్ కుమార్ లక్ష రూపాయల విరాళం ప్రకటించగా, నెల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు పారిశ్రామికవేత్త పూర్ణచంద్రరావు రూ.4 కోట్లు విరాళం ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు నింపింది.రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, మనసుంది కాబట్టే 'తల్లికి వందనం' వంటి పథకాలను అమలు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ప్రభుత్వ ఆస్తులను సైతం తాకట్టు పెట్టిందని విమర్శించారు. తాము ఆ ఆస్తులను విడిపిస్తూ, అధిక వడ్డీల భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నుంచి, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీన ఠంచనుగా జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామని గుర్తుచేశారు. ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే, సంక్షేమం-అభివృద్ధిని సమన్వయం చేస్తున్నామన్నారు.

### ఉపాధ్యాయుల సంక్షేమం, యువతకు భవిష్యత్

ఉపాధ్యాయులకు సముచిత గౌరవం ఇస్తున్నామని, పారదర్శక కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని గత ప్రభుత్వానికి భిన్నంగా, తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని పూర్తిచేశామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నియమితులైన కొత్త ఉపాధ్యాయులను అభినందించారు. విశాఖకు గూగుల్ వంటి సంస్థలను తీసుకువస్తున్నామని, ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే, రాష్ట్రంలోనే పెద్ద ఉద్యోగాలు కల్పించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు.అనంతరం గంజాయి సాగును నిర్మూలించి ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తామని, జీవో నెంబర్-3పై చర్చించి గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.మొత్తం 7,680 ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు సీఎం వెల్లడించారు. 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుందన్నారు. ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి సుమారు రూ.11 లక్షల వ్యయం అవుతుందని, ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని చెప్పారు. భూమి వ్యయాన్ని(ల్యాండ్ కాస్ట్) పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలను గుర్తించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి ఇప్పటికే గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, వేరేచోట సంబంధిత శాఖలకు స్థలాన్ని కేటాయించాలని సీఎం ఆదేశించారు.

## ప్రతి స్థానంలో వైఎస్సార్‌సీపీ పోటీ చేసి గెలవాల్సిందే

సర్ ఆర్థర్ కాటన్ గారు. ఆయన దూరదృష్టితో రూపుదిద్దుకున్న సాగునీటి వ్యవస్థలు ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేసి, వ్యవసాయ రంగ ప్రగతికి నూతన దిశానిర్దేశం చేశాయి. నేడు సర్ ఆర్థర్ కాటన్ గారి వర్ధంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నా' అని పేర్కొన్నారు.మహాకవి గుర్రం జాషువా వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. జాషువాకు నివాళులు అర్పించారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'అణగారిన వర్గాల ఆవేదనను అక్షరాల్లో ఆవిష్కరించి, సమానత్వం, ఆత్మగౌరవం, మానవీయ విలువల కోసం తన చివరి శ్వాస వరకు అక్షర పోరాటం సాగించిన మహాకవి గుర్రం జాషువా. కాలం మారినా ఆయన ఆలోచనలు, ఆయన సాహిత్యం సమాజానికి చైతన్యాన్ని, సమానత్వానికి స్ఫూర్తిని అందిస్తూనే ఉన్నాయి. గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు' అని పోస్టు చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత కీలకమైనవిగా భావించి పార్టీ శ్రేణులు వాటిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రతి స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను బరిలోకి దించి.. విజయం సాధించేలా ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ స్టేట్ కో--ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రీజనల్ కో--ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, జక్కంపూడి విజయలక్ష్మితో పాటు అమలాపురం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు పాల్గొన్నారు. తొలుత జిల్లా ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించిన వైఎస్ జగన్.. అనంతరం ఒక్కో నియోజకవర్గ సమన్వయకర్తతో విడివిడిగా సమావేశమయ్యారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, కమిటీల ఏర్పాటు, క్షేత్రస్థాయి సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా సమీక్షించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైనవని, వాటిని ప్రతి నాయకుడు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఎదుర్కొనేందుకు పార్టీ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి స్థానంలో పార్టీ పోటీచేసి విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, అందుకు అనుగుణంగా కేడర్‌ను సన్నద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ ముఖ్య నాయకులంతా ఇప్పటి నుంచే పూర్తి బాధ్యత తీసుకుని గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేయాలన్నారు. ఆగస్టు 15 నుంచి గ్రామాల్లో పార్టీ సమావేశాలు, నాలుగు నెలల పాటు కోఆర్డినేటర్స్ గ్రామ, వార్డు పర్యటనలు, ఈ సమావేశాల్లోనే పార్టీ కమిటీలకు గుర్తింపు కార్డుల పంపిణీ చేపట్టి ప్రజా సమస్యలపై ఎక్కడికక్కడ గళం విప్పాలని నాయకులకు మార్గనిర్దేశం చేశారు. కమిటీల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని నాయకులను ఆదేశించారు. కమిటీల్లో ఉత్సాహవంతులు, చురుకైన నాయకులు, పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసేవారంతా ఉండి గుర్తింపు కార్డుల పంపిణీకి అన్ని గ్రామాలకు వెళ్లి సమావేశాలు నిర్వహించాలన్నారు. నాలుగు నెలల పాటు నియోజకవర్గ సమన్వయకర్తలు గ్రామాలు, వార్డులలో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ కమిటీలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడంతో పాటు ప్రజాసమస్యలపై గళం వినిపించాలని సూచించారు. అనుబంధ విభాగాల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీకి పటిష్టమైన నెట్‌వర్క్ సిద్ధమైందని చెప్పారు. ఆయా విభాగాల్లో చురుగ్గా పనిచేస్తున్న నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు కూడా తమకు కేటాయించిన ప్రాంతాల్లో ఎక్కువ సమయం వెచ్చించి సమన్వయకర్తలు, స్థానిక నాయకత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో నియోజకవర్గ సమన్వయకర్తల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని వైఎస్ జగన్ ఆదేశించారు.

## పలమనేరు క్యాంపు నుంచి పార్వతీపురానికి కుంకీ ఏనుగుల తరలింపు

కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. గజరాజులకు మార్గమధ్యంలో పూలు చల్లి స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రివర్యులు, వాటికి స్వయంగా ఆహారం అందజేశారు. అనంతరం గుచ్చిమి శిబిరానికి బయలుదేరిన కుంకీల రెండో అంచె ప్రయాణాన్ని జెండా ఊపి సాగనంపారు.ఈ సందర్భంగా ప్రయాణంలో కుంకీల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై అటవీ శాఖ అధికారులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు. గుచ్చిమి క్యాంపునకు చేరిన అనంతరం నిపుణుల పర్యవేక్షణలో అక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటుపడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జయంత్, అభిమన్యుల సేవలు పార్వతీపురం పరిసర ప్రాంతాల్లో మానవ-ఏనుగు ఘర్షణల నియంత్రణకు ఎంతో ఉపయోగపడనున్నాయని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. ప్రజల భద్రత, రైతుల పంటల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యాలను కూటమి ప్రభుత్వం శాస్త్రీయ, మానవీయ విధానాలతో చేపడుతున్న చర్యల్లో భాగంగా కుంకీలను తరలిస్తున్నామని అన్నారు.ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి ఏనుగుల గుంపులు తరచూ పార్వతీపురం మన్యం జిల్లాలోకి ప్రవేశిస్తూ పంటలు, ఆస్తులకు నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో, మానవ-ఏనుగు ఘర్షణల నివారణకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ కుంకీ ఏనుగులను గుచ్చిమి శిబిరానికి తరలిస్తున్నారు. మానవ-ఏనుగు ఘర్షణల నివారణ చర్యల్లో భాగంగా కుంకీ ఏనుగులైన జయంత్, అభిమన్యులను వినియోగిస్తారు. గతంలో పలమనేరు, చిత్తూరు ప్రాంతాల్లో నిర్వహించిన పలు కీలక ఆపరేషన్లలో ఈ రెండు కుంకీ ఏనుగులు కీలక పాత్ర పోషించాయి. అడవి ఏనుగుల గుంపులను సురక్షితంగా అటవీ ప్రాంతాలకు మళ్లించడంలో ఎంతో చురుకుగా వ్యవహరించాయి.పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల క్యాంపుకు తరలించనున్నారు. మన్యం జిల్లాకు వెళ్లే మార్గంలో మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు రెండు కుంకీ ఏనుగులు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కుంకీ ఏనుగులకు స్వాగతం పలికి, ఆహారం అందించారు. అనంతరం మన్యం జిల్లా గుచ్చిమి క్యాంపునకు ఏనుగులు పయనమయ్యాయి.గురువారం సాయంత్రమే పార్వతీపురం జిల్లాకు తరలించేందుకు ముసలిమడుగు క్యాంపు నుంచి రెండు కుంకీ ఏనుగులను అటవీ శాఖ అధికారులు లారీల్లో ఎక్కించారు.

## గిరిజన పాఠశాలలకు పక్కా భవనాలు.. ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం

ఈ ఏడాది 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని, ఇది రెండేళ్ల తమ ప్రభుత్వ కృషికి నిదర్శనమని ఆయన అన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణల ఫలాలను వివరించారు."మనందరి రెండేళ్ల కృషి ఫలించింది. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల ముందు 'నో అడ్మిషన్' బోర్డులు చూస్తున్నాం. ఇది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమష్టి విజయం. వారే ప్రభుత్వ పాఠశాలలకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లు" అని లోకేశ్ అన్నారు. తన నియోజకవర్గమైన మంగళగిరిలో ఒక తల్లి తన బిడ్డకు ప్రభుత్వ పాఠశాలలో సీటు ఇప్పించాలని అడగడం తనను ఆశ్చర్యపరిచిందని, ప్రభుత్వ బడుల్లో సీట్లకు డిమాండ్ పెరగడం ఉపాధ్యాయుల కఠోరశ్రమకు నిదర్శనమని కొనియాడారు.విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొస్తానని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చానని, ఆ మాట నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగానే 'తల్లికి వందనం' పథకాన్ని గత ప్రభుత్వానికి భిన్నంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ వర్తింపజేస్తున్నామని స్పష్టం చేశారు. 2025లో 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు, 2026లో 67.47 లక్షల మందికి రూ. 10,120 కోట్లు అందించామని గణాంకాలతో సహా వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, పారదర్శకమైన టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొచ్చామని తెలిపారు.డొక్కా సీతమ్మ పేరుతో ప్రాంతీయ రుచులకు అనుగుణంగా మెనూతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్‌లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు కిట్స్ అందిస్తున్నామని, విద్యార్థుల సమగ్ర వికాసం కోసం శనివారాల్లో 'నో బ్యాగ్ డే' అమలు చేస్తున్నామని వివరించారు. ఇంటర్ విద్యార్థులకు కూడా స్టూడెంట్ కిట్స్, మధ్యాహ్న భోజనాన్ని విస్తరించినట్లు తెలిపారు.మహిళలను కించపరిచే ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, "మహిళల జోలికొస్తే లోకేశ్ అన్న తోలు తీస్తాడు అని వార్నింగ్ ఇవ్వండి" అంటూ విద్యార్థులకు భరోసా ఇచ్చారు.డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితంలో తల్లి, గురువు పాత్రను గుర్తుచేస్తూ, ప్రతి గొప్ప వ్యక్తి వెనుక ఒక గొప్ప తల్లి, ఒక గొప్ప గురువు ఉంటారని అన్నారు. ఈ ఏడాది టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రికార్డులు సృష్టించారని, చరిత్రలో తొలిసారిగా టాపర్ల ఫొటోలతో ప్రభుత్వమే ప్రకటనలు ఇచ్చిందని గుర్తుచేశారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై వెనక్కి తగ్గేది లేదు

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపనున్నప్పటికీ, మంత్రి తన పదవి నుంచి తప్పుకునే వరకు జంతర్ మంతర్ వద్ద సాగుతున్న నిరసనను విరమించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ సంక్షోభానికి పరిష్కారం లభించాలంటే మంత్రి రాజీనామా ఒక్కటే ఏకైక మార్గమని దీప్కే మీడియా ప్రతినిధులతో పేర్కొన్నారు. "మేం వెనక్కి తగ్గేది లేదు, ఆయన రాజీనామా మినహా మరే ఇతర ప్రతిపాదనలకూ అంగీకరించం" అని ఆయన స్పష్టం చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీ ఆరోపణలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే సీజేపీ ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున తమ ఆందోళనలను కొనసాగిస్తున్నారు.ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు లభించడంతో లడఖ్ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించినప్పటికీ, ఆ నిర్ణయంతో తమకు సంబంధం లేదని సీజేపీ నేతలు తేల్చి చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి వైదొలిగే వరకు తమ ధర్నా కొనసాగుతుందని వారు వెల్లడించారు. ఈ క్రమంలోనే శుక్రవారం కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, ఇతర ఉన్నతాధికారులతో సీజేపీ ప్రతినిధులు రెండో విడత చర్చలు జరపనున్నారు.నీట్ పేపర్ లీకేజీ అంశంపై కొనసాగుతున్న ఆందోళనలు ఒక యూటర్న్ తీసుకున్నాయి. ఈ ఉద్యమ క్రెడిట్ ఎవరికి దక్కాలనే అంశంపై ప్రస్తుతం రాజకీయ చర్చ మొదలైంది. ఈ క్రమంలో, లడఖ్ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ నిర్ణయాలపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు.వాంగ్‌చుక్ ఎవరు?.ఆయన దీక్ష విరమించినా.. మా ఉద్యమం మాత్రం ఆగదు. ఉద్యమం కేవలం వాంగ్‌చుక్‌ది కాదు, నాది కాదు, అలాగే విపక్షాలది కూడా కాదు. ఈ పోరాటం దేశం మొత్తానికి, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించింది అని అభిజీత్ దీప్కే వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటిస్తూ.. వాంగ్‌చుక్ కేంద్ర ప్రభుత్వానికి వంతపాడటం (మద్దతు తెలపడం) ఎంతమాత్రం సరికాదని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారుఉప సంఘం సమావేశాలలో సమీక్షించి, చేసిన సూచనల మేరకు న్యాయ శాఖకు చెందిన అధికారులు ఇతర రాష్ట్రాల్లో అమలుకు సంబంధించిన విధానాలను ఉప సంఘం దృష్టికి తీసుకువెళ్లారు.పర్యవేక్షణ కమిటీలు, నోడల్ అధికారులు, ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటుగుజరాత్ రాష్ట్రంలో పర్యటించి అక్కడ అమలవుతున్న పబ్లిక్ లిటిగేషన్ పాలసీ కి సంబంధించిన పూర్తి వివరాలను మంత్రుల బృందానికి న్యాయశాఖ సెక్రటరీ ప్రతిభా దేవి వివరించి నివేదిక సమర్పించారు.ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ కోర్ట్ కేసుల పరిష్కారం పై ప్రత్యేకంగా దృష్టి సారించడమే కాకుండా, అమలు కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ కమిటీలు, నోడల్ అధికారులు,ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటుకు సంబంధించి దృష్టి సారించాలని న్యాయశాఖ అధికారులకు సూచించారు.

# మెగా పేరెంట్ టీచర్

విద్యార్థినులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం

లక్ష్యం నిర్దేశించుకోండి... కష్టపడండి

విద్యార్థులకు కలెక్టర్ హిమాన్షు శుక్ల దిశా నిర్దేశం

ఐఏఎస్ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్న కలెక్టర్



**నెల్లూరు టౌన్ , జూలై 24, (సీమకిరణం న్యూస్ ) :** నగరంలోని డీకే డబ్ల్యూ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్ల విద్యార్థులతో మమేకమయ్యారు. వారిలో ఆత్మస్థైర్యం నింపే ప్రయత్నం చేశారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారితో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి భవిష్యత్తు లక్ష్యాలను కలెక్టర్ తెలుసుకున్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. తాను కలెక్టర్ కావడానికి ఒక ప్లాన్ ప్రకారం చదివిన విధానం, టార్గెట్ కోసం కష్టపడిన తీరును విద్యార్థులతో పంచుకున్నారు. ప్రణాళిక బద్ధంగా కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థుల్లో స్ఫూర్తినింపారు. టార్గెట్ ను ముందుగానే ఫిక్స్ చేసి దానికోసం శ్రమిస్తే విజయం మన సొంతం అవుతుందని వివరించారు. ప్రతి రోజు కొత్త విషయాలను నేర్చుకుంటూ, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని చెప్పారు. విజయానికి క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమే నిజమైన మార్గాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా అవకాశాలను పూర్తిగా వినియోగించుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ వారి ఆశయాలను సాకారం చేసుకునే దిశగా స్ఫూర్తినిచ్చారు. విద్యార్థులు కూడా కలెక్టర్ తో మమేకమై వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐవో వరప్రసాద్, ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గోరుకల్లు వాటర్ గ్రిడ్ పైప్‌లైన్ ట్రయల్ రన్‌ను పరిశీలన

ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





**ప్యాపిలి, జూలై 24 (సీమ కిరణం న్యూస్) :** ప్యాపిలి మండలంలోని హుస్సేనాపురం, సిద్ధనగట్టు, చంద్రపల్లి గ్రామాలకు గోరుకల్లు రిజర్వాయర్ నుంచి ఏర్పాటు చేసిన వాటర్ గ్రిడ్ పైప్‌లైన్ ట్రయల్ రన్‌ను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరుగుతున్న తీరును అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే, పనుల నాణ్యతపై ఆరా తీశారు. గ్రామాలకు తాగునీరు నిరంతరాయంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. పైప్‌లైన్‌లో ఎలాంటి లోపాలు లేకుండా ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేసి, త్వరలోనే పూర్తి స్థాయిలో నీటి సరఫరా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, వాటర్ గ్రిడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్బీఐ నూతన మేనేజర్‌గా

మహేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**ప్యాపిలి, జూలై 24 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖ నూతన మేనేజర్‌గా మహేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ నుంచి బదిలీపై ప్యాపిలి శాఖకు వచ్చిన ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది నూతన మేనేజర్ మహేష్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఖాతాదారులకు వేగవంతమైన, పారదర్శకమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతులు, మహిళా సంఘాలు, వ్యాపారులకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను మరింత మెరుగ్గా అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్యాపిలి శాఖ అభివృద్ధికి సిబ్బంది, ఖాతాదారుల సహకారంతో సమిష్టిగా పనిచేస్తానని మహేష్ కుమార్ తెలిపారు. స్థానికులు కూడా నూతన మేనేజర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 5వ రోజు డాక్యుమెంట్ రైటర్ల నిరసన



**నెల్లూరు ఆత్మకూరు జూలై 24 ( సీమ కిరణం (ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ఎంఎస్ నెం.396ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్ ఉద్యమం 5వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు (902) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా–ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానం అమలుతో దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు, డీటీపీ ఆపరేటర్ల జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో నెం.396ను వెంటనే ఉపసంహరించుకోవాలని, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ద్వారా దస్తావేజుల తయారీ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు రాష్ట్రవ్యాప్తంగా తమ పెన్‌డౌన్ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు షేక్.ఖాజా రంతుల్లా, హరీష్ నాయుడు, కె. వెంకటేశ్వర్లు, రమేష్ నాయుడు, పెంచలయ్య, గణేష్‌తో పాటు , డీటీపీ ఆపరేటర్లు, లేఖరి సహాయకులు పాల్గొన్నారు....

## ఎస్ఐ షేక్ జిలాని ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక డ్రైవ్





**నెల్లూరు/ఆత్మకూరు/ఏఎస్ పేట, జూలై 24, (సీమకిరణం న్యూస్):** ఏఎస్ పేట దర్గా వద్ద శుక్రవారం భక్తులు ఎక్కువగా ఉండటంతో, స్థానిక ఎస్ఐ షేక్ జిలాని ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దర్గా పరిసరాల్లో గ్రామ వీధుల్లో రోడ్లపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులు గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు, వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లో నిలిపేలా చర్యలు తీసుకుంటూ వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ షేక్ జిలాని మాట్లాడుతూ, స్థానిక ప్రజల ,భక్తుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం

మంత్రి నారాయణ



**నెల్లూరు టౌన్, జూలై 24,(సీమకిరణం న్యూస్ ) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని డీఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీట్ 4.0 లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఆత్మీయంగా మాట్లాడి పిల్లల చదువు, భవిష్యత్తు లక్ష్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.హైస్కూల్ ని అద్భుతంగా నిర్మించిన డీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత దేవిరెడ్డి సుధాకర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.కంపెనీ ప్రతినిధి నాగరాజును సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2024 ఎన్నికల సమయంలో వీఆర్ పాఠశాల అభివృద్ధికి ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే నిలబెట్టుకుని అంతర్జాతీయ స్థాయిలో పునర్నిర్మించామని చెప్పారు. వీఆర్ పాఠశాలలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 15 ప్రభుత్వ పాఠశాలలను దాతల సహకారంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించగా, జిల్లాకు చెందిన పారిశ్రామికవేత్తలతో పాటు ఉన్నతస్థాయిలో ఉన్న తన స్నేహితులు ముందుకు వచ్చారని తెలిపారు.పిల్లల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో తరగతి గదులతో పాటు విద్యార్థుల ప్రతిభ ,వికాసానికి అవసరమైన 18 రకాల ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చదువుతో పాటు సంగీతం, క్రీడలు తదితర రంగాల్లో విద్యార్థులకు ఆసక్తి ఉన్న వాటిలో శిక్షణ అందిస్తామని చెప్పారు.తన విద్యార్థి దశను గుర్తు చేసుకున్న మంత్రి, తాను పదో తరగతిలో ఒకసారి విఫలమైనప్పటికీ పట్టుదలతో చదివి తర్వాత ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై, ఎస్వీ యూనివర్సిటీలో ప్రథమ స్థానం సాధించానని తెలిపారు.బాల్యంలో తన గురువు నారాయణమూర్తి మాస్టారు వేసిన బలమైన పునాది తన జీవితాన్ని మార్చిందన్నారు. తాను చదివిన పాఠశాలలోనే పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుడిగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, తల్లిదండ్రులు పెద్దగా చదువుకోకపోయినా విద్యపై ఆసక్తి, కృషితో ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పారు.నెల్లూరు జిల్లాలో పుట్టి పెరిగినందుకు గర్వంగా ఉందన్న మంత్రి, నారాయణ విద్యాసంస్థల్లో దేశవ్యాప్తంగా 6 లక్షల మంది విద్యాభ్యాసం చేయగా, 60 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 23 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి నారాయణ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచితంగా ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ అందజేస్తామని ప్రకటించారు.తాను విఆర్సీ లో చదివే రోజుల్లో పేదరికం కారణంగా స్కూల్ కి నడిచి వెళ్ళేవాడినని,చాలా కష్టాలు పడ్డానని చెప్పారు.అలాంటి కష్టం ఉండకూడదనే 6 కోట్ల రూపాయల సొంత నిధులతో 10 వేల సైకిళ్ల కొనుగోలు చేశామని,ఈ నెల 27న తొలివిడతలో 7 వేల సైకిళ్లను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయనున్నామని తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు కనీస వసతులు లేక ఎదుర్కొన్న ఇబ్బందులు నేటి పిల్లలు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.ఫెయిల్ అయ్యారనో,మార్కులు తక్కువ వచ్చాయనో పిల్లలను తల్లితండ్రులు మందలించటం సరికాదన్నారు.సరైన ప్రోత్సాహం గైడెన్స్ ఇచ్చి మార్పు తీసుకు రావాలని సూచించారు.తానే ఏ దేశానికి వెళ్లినా నారాయణ విద్యార్థులు తారసపడతారని వాళ్లని చూస్తే చాలా సంతోషం వేస్తుందన్నారు.ఒక ఉపాధ్యాయుడికి అంతకు మించిన ఆనందం ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత,డిఈఓ బాలాజీ రావు,ఎంఈఓ తిరుపాల్,ప్రిన్సిపాల్ పద్మావతి,డివిజన్ టీడీపీ నేతలు అన్నంగి ప్రసాద్,బీజేపీ నేత మిడతల రమేష్,టీచర్స్,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# డీలర్స్ కమీషన్ పెంచండి : రేషన్ డీలర్స్



**నెల్లూరు టౌన్, జులై 24, (సీమకిరణం న్యూస్) :** రేషన్ డీలర్ల కమిషన్ ను వెంటనే పెంచాలని నెల్లూరు జిల్లా యునైటెడ్ చౌక ధరల దుకాణదారుల సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నెల్లూరులోని టౌన్ హాల్ వద్ద జరిగిన డీలర్ల సమావేశంలో ప్రెసిడెంట్ అండ్ స్టేట్ ట్రెజరర్ ఎస్ రమేష్ జనరల్ సెక్రెటరీ జీవీ కృష్ణారెడ్డి వైస్ ప్రెసిడెంట్ పి సుబ్బయ్య మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో మొత్తం 1535 రేషన్ షాపులు ఉన్నాయన్నారు అన్ని సామాజక వర్గాలకు చెందిన రేషన్ డీలర్లు ఈ వ్యవస్థ మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఒక్క రూపాయి కమిషన్ రెండు రూపాయలకు పెంచాలని వారు తెలిపారు. రేషన్ డీలర్లలో మరణించిన వారికి మట్టి ఖర్చులకు గాను 15000 రూపాయలు ప్రకటిస్తూ జీవో నెంబర్ ఐదును జారీ చేయడమైనది అన్నారు. దాన్ని తక్షణము అమలు పరచాలని కోరారు. రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు వర్తించే విధంగా డీలర్ల సంక్షేమ నిదని ప్రభుత్వమే ఏర్పాటు చేసి డీలర్లకు ఆర్థిక భద్రత కల్పించాలన్నారు కుటుంబ సభ్యులకు వర్తించే విధంగా ప్రభుత్వ అధికారులకు ఇచ్చే పీహెచ్ఎస్ కార్డుల మాదిరిగానే డీలర్ల కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. స్టాంపింగ్ విషయంలో గత రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ప్రభుత్వ చలానా 3000 రూపాయలు చెల్లించవలెనని ఉత్తర్వులు జారీ చేశారన్నారు కానీ ఎక్కడ అవి అమలు కాలేదన్నారు. డీలర్ల వద్ద నుండి 900 అదనంగా వసూలు చేస్తున్నారన్నారు నెల్లూరు జిల్లాలో గల రాపూర్ ఎం ఎల్ ఎస్ . పాయింట్ 50 నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నది దానిని పొదలకూరు ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్దకు మార్చి దూరాన్ని తగ్గించాలని కోరారు. డీలర్ల లకు ఇచ్చే ఎన్ ఎస్ ఎఫ్ ఎ సెంట్రల్ కమిషన్ నేరుగా స్టేట్ కమిషన్ తో పాటు ఎస్సీ ఏం లో పడేటట్లుగా చేయాలన్నారు. రేషన్ డీలర్ల ఐసిడిఎస్ ఎండిఎం కమిషన్ బకాయిలను వారికి ఇంకా కొంతమందికి పడడం లేదన్నారు. వారికి కూడా బిల్లులు కట్టాలని తెలిపారు 60 సంవత్సరములు పైబడిన వారి యొక్క రేషన్ కార్డులు ఈపాస్ మిషన్ నందు ఓపెన్ కావడం లేదు వారికి సరుకులు ఇచ్చే వెలుసుబాటును కల్పించాలన్నారు. ఎప్పటినుండో పెండింగ్ లో ఉన్న కేసులు పడిన రేషన్ డీలర్ల యొక్క కేసులను పరిష్కారం చేయనందున పొదుపు మహిళా సంఘాలు తాత్కాలి తాత్కాలిక రేషన్ డీలర్లుగా పరిగణలోనికి తీసుకొని కొనసాగిస్తున్నారన్నారు. ఆ కేసులను పరిష్కరించాలన్నారు రేషన్ షాపుల్లో ఎక్కువ శాతం పోర్టబిలిటీ కింద ఎక్కువ కార్డులు కొందరు డీలర్లు పంపిణీ చేస్తూ పక్క డీలర్లకు వచ్చే కమిషన్ గండి కొడుతున్నారు ఎం ఎల్ ఎస్ పాయింట్లలో ఎక్కడా కూడా 100% మేమెంటుతో కాటా వేసి రేషన్ డీలర్లకు సరుకులు ఇవ్వడం లేదన్నారు జిల్లాలో ఉన్న 1535 మంది డీలర్ల కుటుంబాలకు ఆర్థిక భద్రత కుటుంబ భద్రత ఉత్తి పద్ధతులను కల్పిస్తూ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ సంస్థలకు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్. శాంతకుమారి పిలుపు





**కర్నూలు క్రైమ్, జూలై 24, (సీమకిరణం న్యూస్):** రాష్ట్రంలోని లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు, ఫ్లీట్ ఓనర్లు మరియు ఇతర రవాణా సంస్థలు "ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్" మొబైల్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కర్నూలు జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్. శాంతకుమారి పిలుపునిచ్చారు. రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు మరియు యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫాం సంయుక్త ఆధ్వర్యంలో ఈ మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. కర్నూలులో లారీ యజమానులు, డ్రైవర్ల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ ద్వారా రాష్ట్రంలోని రవాణా రంగాన్ని ఒకే డిజిటల్ లాజిస్టిక్స్ వేదికపైకి తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వేదిక జాతీయ లాజిస్టిక్స్ వ్యవస్థతో అనుసంధానమై రవాణా రంగంలో పారదర్శకత, వేగం, సామర్థ్యం, సౌలభ్యం పెంపొందించేలా రూపొందించబడిందన్నారు. యాప్‌లో నమోదు చేసుకోవడం ద్వారా రవాణాదారుల వివరాలు ప్రభుత్వ ఆధారిత డిజిటల్ లాజిస్టిక్స్ వ్యవస్థలో నమోదు అవుతాయని, భవిష్యత్తులో డిజిటల్ సేవలు, వేగవంతమైన ధృవీకరణ, తక్కువ పేపర్‌వర్క్, సులభమైన సమాచార మార్పిడి, మెరుగైన వ్యాపార అవకాశాలు వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్న యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫాం మరియు జాతీయ లాజిస్టిక్స్ విధానం లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టబడుతున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ సంస్థలు, ఫ్లీట్ ఓనర్లు, ఇతర రవాణాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఎల్. భరత్ చవాన్, మోటార్ వాహన తనిఖీ అధికారులు మధుసూదన్, నాగరాజ్ నాయక్, అసిస్టెంట్ మోటార్ వాహన తనిఖీ అధికారి బాబు కిషోర్ పాల్గొన్నారు.

# ఉచిత యూరియా, వేరుశనగ విత్తనాల పంపిణీ

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





**ప్యాపిలి, జూలై 24 (సీమ కిరణం న్యూస్) :** ప్యాపిలి మండలంలోని మేటుపల్లి గ్రామంలో రైతులకు ఉచిత యూరియా, వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి , డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరావు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు యూరియా, వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతులు సాగులో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ అవసరాలను సమయానికి అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. డోన్ నియోజకవర్గంలోని ప్రతి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి అర్హ రైతు సద్వినియోగం చేసుకుని దిగుబడులు, ఆదాయాన్ని పెంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్పీ హై స్కూల్ నందు తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**డోన్ టౌన్, జూలై 24,(సీమ కిరణం న్యూస్):** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ను ఘనంగా నిర్వహించారు, స్థానిక డోన్ కొత్తపేట జడ్పీ హై స్కూల్ నందు శుక్రవారం ఉదయం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామ నరసప్ప అధ్యక్షత వహించిన ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు కార్యక్రమనికి డోన్ యం ఈ ఓ 2 రఘు నాయక్ ముఖ్య అతిథిగా, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఖాజా హుస్సేన్, డోన్ మున్సిపల్ సూపర్డెంట్ రవి హాజరైన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామ్ నర్సప్ప, యం ఈ ఓ -2 నాయక్‌లి మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణపై తల్లిదండ్రులతో చర్చించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతోనే విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచగలమని పేర్కొన్నారు.

**విద్యార్థులకు సంక్షేమ సదుపాయాలు:**

గత 22-07-2026 న విద్యార్థులందరికీ ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్స్ , టెక్స్ట్ బుక్స్ , షూస్ , బెల్ట్ , సాక్స్ లను పంపిణీ చేసినట్లు సమావేశంలో నివేదించారు.

**మౌలిక వసతుల కల్పన:**

2026-27 విద్యా సంవత్సరానికి పాఠశాల భవనంలో ఉన్న స్లాబ్ రూఫ్ లీకేజీ , రన్నింగ్ వాటర్ పనులు, పెయింటింగ్ వర్క్ వంటి అవసరాలకు కూడా పూర్తి చేశామని తెలిపారు . తల్లిదండ్రుల పాదాలకు విద్యార్థులు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

**2026-27 విద్యా సంవత్సర లక్ష్యాలు:**

విద్యార్థుల హాజరును 100% సాధించడం ,
విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పనితీరు మెరుగుపరచడం ,
స్కూల్ మైంటెనెన్సు గ్రాంట్ ను సద్వినియోగం చేయడం ,
తరగతి గదుల సమయపాలన, పరిశుభ్రత పాటించడం



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయంగా అందరూ కలిసి పనిచేయాలని జయప్రద, చంద్రుడు, ప్రధానోపాధ్యాయులు రామ్ నర్సప్ప పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ ను యం ఈ ఓ 2 రఘు నాయక్ రిబ్బన్ కట్ చేసి, మున్సిపల్ సూపర్డెంట్ రవి ప్రారంభించి విద్యార్థులకు తాగునీటినీ సరఫరా చేసారు, ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.శారు, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చి అభివృద్ధి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాగ లక్ష్మమ్మ,లక్ష్మి దేవి, సువర్ణమ్మ, నూర్జహాన్, సుజాత, పుష్ప లత,రమేశ్ బాబు, సుధాకర్, నారాయణ రజినీకాంత్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

